క్లుప్తంగా

చెత్త సేకరణ విధుల్లో నిర్లక్ష్యం వద్దు

గోదావరిఖని: చెత్త సేకరణలో నిర్లక్ష్యం లేకుండా పని చేయాలని రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ ఆదేశించారు. మంగళవారం రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్లను సందర్శించి పారిశుధ్య నిర్వహణ తీరు, అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

సుల్తానాబాద్ రూరల్: పదోతరగతిలో విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించాలని ఎంఈవో ఆరెపల్లి రాజయ్య అన్నారు. కనుకుల జెడ్పీ హైస్కూల్లో పదోతరగతి విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతుల నిర్వహణ దృష్ట్యా మంగళవారం స్నాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హెచ్ఎంలు దివాకర్, రత్నాకర్‌రెడ్డి, సీఆర్పీలు సదానందం, రాంచంద్రం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణంలో నాణ్యతకు తిలోదకాలు

జూలపల్లి: మండల కేంద్రం నుంచి కాచాపూర్ వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు నిర్మాణంలో ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదని బీజేపీ సీనియర్ నాయకుడు ప్రదీప్‌కుమార్‌గౌడ్ ఆరోపించారు. మంగళవారం నాయకులతో కలిసి రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించారు. గుత్తేదారు ప్రభుత్వ నిబంధనలు పాటించిన దాఖలాల్లేవని అన్నారు. పెద్దోళ్ల ఐలయ్య, దోర్ల రాజిరెడ్డి, బొజ్జ సంపత్, కంచి శ్రీనివాస్ తదితరులున్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

జూలపల్లి: బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డికి మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కంకణాల జ్యోతిబసు, అల్లాడి శేఖర్, తీగెల అశోక్‌గౌడ్, గుర్రం సాయికిరణ్ తదితరులున్నారు.

ఎలిగేడు: బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా సంజీవరెడ్డిని అధిష్టానం ప్రకటించడంతో మంగళవారం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అమరగొండ గంగయ్య, రాయపాక మనోహర్, గాదె రంజిత్‌రెడ్డి ఉన్నారు.

ఓదెల: బీజేపీ జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డిని ఆయా పార్టీల మండల నాయకులు బైరి రవిగౌడ్, యాసం శ్రీనివాస్, కొల్లూరి కుమార్, మధునయ్య, మాజీ సర్పంచ్ మాటూరి వెంకటస్వామి సన్మానించారు. స్వగ్రామం కొలనూర్‌లో బాణసంచా కాల్చారు.

మున్సిపల్ కమిషనర్‌కు..

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్‌ను మంగళవారం పలువురు ఘనంగా సన్మానించారు. కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్యగౌడ్, పలువురు కౌన్సిలర్లు, మైనారిటీ సంఘం నాయకులు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. దున్నపోతుల రాజయ్య, రఫీక్, పుచ్చు, వసీం తదితరులున్నారు.

తహసీల్దార్‌కు..

రామగిరి: మండల తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించి బదిలీపై సుల్తాన్‌బాద్ మండలానికి వెళ్తున్న రాంచందర్‌రావును మంగళవారం కాంగ్రెస్ మండల నాయకులు సన్మానించారు. మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ చిందం మహేశ్, మాజీ సర్పంచ్ బుద్దార్థి బుచ్చయ్య పాల్గొన్నారు.

సేవాసంఘం బలోపేతానికి పాటుపడాలి

పెద్దపల్లిరూరల్: పద్మశాలీ సేవాసంఘాన్ని బలోపేతం చేసేందుకు పాటుపడాలని సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వెంగల కనకయ్య అన్నారు. పెద్దబొంకూర్ గ్రామ పద్మశాలీ సేవాసంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాస్‌ను సత్కరించారు. నాయకులు రాంచంద్రం, వీరేశం, శ్రీనివాస్, లింగమూర్తి, నరేశ్, రాకేశ్ తదితరులున్నారు.

'లక్ష డప్పుల' పోస్టర్ ఆవిష్కరణ

ధర్మారం: ఈనెల 7న హైదరాబాద్‌లో జరగబోయే వెయ్యి గొంతులు.. లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, శాతరాజుల సుమన్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు.

జూలపల్లి: ఈనెల 7న హైదరాబాద్‌లో నిర్వహించే లక్ష డప్పుల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు ఎక్కిరాల స్వామి కోరారు. మండల కేంద్రంలో సంఘ నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. నాయకులు నెరుబట్ల రామ స్వామి, దేవేందర్, అంజయ్య, ధర్మయ్య, శేఖర్, సురేందర్ పాల్గొన్నారు.

ఓదెల: వేల గొంతులు.. లక్ష డప్పుల కార్యక్రమ విజయవంతానికి మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య పొత్కపల్లి గ్రామంలో 20 మందికి మంగళవారం డప్పులను పంపిణీ చేశారు. రమేశ్, శంకర్, శ్రీనివాస్, రాజనర్సు, కుమార్, గంగారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

అబాకస్‌లో ప్రతిభ

యైటింక్లయిన్‌కాలనీ: అంతర్జాతీయ అబాకస్ పోటీల్లో కాలనీకి చెందిన విద్యార్థులు పాల్గొని ట్రోఫీలను గెలుచుకున్నారు. ఈనెల 2న హైదరాబాద్‌లో అరిస్టోకీడ్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ అబాకస్ ప్రతిభ పరీక్షలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా 22 దేశాలకు చెందిన లక్ష మంది పాల్గొన్నారు. సబ్ జూనియర్ విభాగంలో బి.పూర్వి షైనీస్టార్, విహాన్ రాథోడ్ స్టార్ పెర్ఫార్మర్ అవార్డులు అందుకున్నారు. జూనియర్ విభాగంలో నందా షైనీస్టార్, దీప్తి, కీర్తి స్టార్ పెర్ఫార్మర్ ట్రోఫీలతోపాటు సర్టిఫికెట్లు అందుకున్నారు.

ఎగ్జిబిషన్ సందర్శన



రామగుండం: తబితా ఆశ్రమంలోని చిన్నారులకు ఆహ్లాదం, విజ్ఞానం, వినోదం, సామాజిక స్పృహకు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ప్రతినిధి మద్దెల దినేశ్ ఆధ్వర్యంలో 20మందిని గోదావరిఖనిలో ఎగ్జిబిషన్‌కు తీసుకెళ్లారు. మారుపల్లి నవీన్‌కుమార్, రేణికుంట్ల నరేంద్ర, లెనిన్, హెల్పింగ్ హ్యాండ్స్ శ్యాం, ఆశ్రమ నిర్వాహకుడు వీరేందర్‌నాయక్ తదతరులున్నారు.

క్యాన్సర్‌పై అవగాహన



రామగిరి: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రకృతి వైద్య నిపుణురాలు డా.మేకల శరణ్య కల్వచర్ల ప్రగతి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు ముల్యూరి శ్రీనివాస్, గంట వెంకటరమణారెడ్డి, మేకల మారుతియాదవ్ పాల్గొన్నారు.

డ్రైనేజీలు శుభ్రం చేయాలి



సుల్తానాబాద్: పట్టణవ్యాప్తంగా డ్రైనేజీలు నిత్యం శుభ్రం చేయాల్సిన బాధ్యత పారిశుధ్య కార్మికులపై ఉందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని శాస్త్రినగర్‌లో పనులను తనిఖీ చేశారు. ఫిర్యాదులు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత సూపర్‌వైజర్లపై ఉందని సూచించారు. సూపర్‌వైజర్ రాజ్‌కుమార్ తదితరులున్నారు.

'స్థానిక' ఎన్నికలకు ఏర్పాట్లు

సుల్తానాబాద్‌రూరల్: స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని ఏర్పాట్లను చేసే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. మండలంలో 27 గ్రామ పంచాయతీలు, 13 ఎంపీటీసీ స్థానాలుండగా.. ప్రభుత్వం ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా సిద్ధంగా ఉన్నామని అధికార యంత్రాంగం పేర్కొంటోంది. ఇందులో భాగంగా తుది ఓటరు జాబితాను తయారు చేయడంతోపాటు పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్లు 39,111 కాగా.. మహిళలు 19,944, పురుషులు 19,166 మంది ఉన్నారు. 246 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. 13 ఎంపీటీసీ స్థానాలకు గాను 74 పోలింగ్ బూతులను ఏర్పాటు చేశారు. మంగళవారం అన్ని పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఓటర్ల జాబితాపై అభిప్రాయాలను స్వీకరించారు. గురువారం తుది ఎన్నికల ఓటర్ల జాబితాను



పంచాయతీ భవనం

ఆయా పంచాయతీల్లో ప్రదర్శించనున్నారు.

13 ఎంపీటీసీ స్థానాలు..

మండలంలో మొత్తం 13 ఎంపీటీసీ స్థానాలుండగా.. అందులో ఒక్కో ఎంపీటీసీ స్థానానికి రెండు, మూడు గ్రామాల చొప్పున ఉన్నాయి. 1వ ఎంపీటీసీ స్థానం పరిధిలో ఉన్న ఓటర్లు చిన్నకల్వల, కందునూరిపల్లి కలిపి 2,199, 2వ ఎంపీటీసీలో కొదురుపాక, దేవునిపల్లి 1,900, 3వ ఎంపీటీసీలో నారాయణపూర్ 2,017, 4వ ఎంపీటీసీలో కాట్నపల్లి, బొంతకుంటపల్లి, నర్సయ్యపల్లి 3,099), 5వ ఎంపీటీసీలో ఐతరాజుపల్లి, దుబ్బపల్లి, భూపతిపూర్ 3,014, 6వ ఎంపీటీసీలో గొల్లపల్లి, నారాయణారావుపల్లి, సాంబయ్య 3,122, 7వ ఎంపీటీసీలో గర్రెపల్లి 3,963), 8వ ఎంపీటీసీలో గట్టెపల్లి, నీరుకుల్ల 3,345, 9వ ఎంపీటీసీలో తొగర్రాయి, కదంబపూర్ 3,384, 10వ ఎంపీటీసీలో కనుకుల, రామునిపల్లి, మంచిరామి 3,898, 11వ ఎంపీటీసీలో రేగడిమద్దికుంట, అల్లీపూర్ 4,236, 12వ ఎంపీటీసీలో సుద్దాల 2,474), 13వ ఎంపీటీసీలో మియ్యాపూర్, చిన్నబొంకూర్ 2,460 మంది ఓటర్లున్నారు.

ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే చెప్పండి

కాల్వశ్రీరాంపూర్: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితాపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నేతలతో ఎంపీడీవో రామ్మోహనాచారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో కోరారు. ఎంపీవో కిరణ్, సూపరింటెండెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ రవీందర్, వివిధ రాజకీయ పార్టీల నేతలు సదయ్య, రాజకొమురయ్య, సతీశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ముత్తారం: మండలంలో 8 ఎంపీటీసీలు స్థానాలు యధావిధిగా ఉంటాయని ఎంపీడీవో సురేశ్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పలు పార్టీల నాయకులతో నిర్వహించిన



కాల్వశ్రీరాంపూర్ పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్న అధికారులు

సమావేశంలో మాట్లాడారు. మండలంలో మొత్తం ఓటర్లు 23,265, పురుషులు 11,369, మహిళలు 11,895 ఉన్నారన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్‌రెడ్డి, బీజేపీ నాయకుడు బిరుదు గట్టయ్య పాల్గొన్నారు.



జ్యోతినగర్: పారాయణం చేస్తున్న విష్ణు సహస్ర నామ పారాయణ కమిటీ సభ్యులు



యైటింక్లయిన్‌కాలనీ: పాల్గొన్న భక్తులు

రథ సప్తమి వేడుకలు


జ్యోతినగర్: రథ సప్తమి వేడుకల సందర్భంగా శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయంలో విష్ణు సహస్ర నామ పారాయణం నిర్వహించారు. మంగళవారం ఎన్టీపీసీ టెంపరరీ టౌన్‌షిప్‌లోని ఆలయంలో అర్చకుడు గోపీనాథ్ ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకం, ఆదిత్య హృదయం 11సార్లు పారాయణం చేశారు. గోపీనాథ్‌ను సన్మానించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు రాంచందర్‌గౌడ్, కిషన్‌రావు, అమరేశ్వరరావు, శ్రీవిష్ణు సహస్ర నామ కమిటీ సభ్యులు లింగారెడ్డి, సురేందర్, రంగారావు, భక్తులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ ఇందిరానగర్ ఏరియాలోని గణపతి మండపం వద్ద 3గంటలపాటు భగవద్గీత పారాయణం చేశారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్త నగునూరి సత్యనారాయణ–లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో వేద పండితులతో హోమం నిర్వహించారు. మహా అన్న ప్రసాద వితరణ చేశారు. రాజేంద్రప్రసాద్–రాణి, దుగ్యాల మధుకర్‌రావు–లావణ్య, లక్ష్మీనారాయణ–పద్మ, భక్తులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: మండలంలో వైభవంగా జరుపుకున్నారు. ముంగిళ్లలో రథం ముగ్గులు వేసి రంగులతో అలంకరించారు. తులసీకోట వద్ద చిక్కుడు ఆకులు, కాయలతో సూర్యరథం తయారు చేసి పాయసంతో నైవేద్యం సమర్పించారు. ఆలయాల్లో పూజలు చేశారు.

తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

సుల్తానాబాద్: సుల్తానాబాద్‌కు చెందిన గీత కార్మికుడు మంద కిషన్ మంగళవారం తాటిచెట్టుపై నుంచి కింద పడి గాయపడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. కిషన్ తన వృత్తిలో భాగంగా సుగ్లాంపల్లిలో తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా మోకు జారడంతో కిందపడ్డాడు. తీవ్రగాయాలైన అతడిని స్థానికులు హుటాహుటిన సుల్తానాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తీసుకెళ్లారు. కిషన్‌కు పక్క ఎముకలు, తొంటి విరిగిందని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కిషన్

చికిత్స పొందుతున్న కిషన్‌ను మాజీ జెడ్పీటీసీ గోపగాని సారయ్యగౌడ్, బీఆర్ఎస్ యూత్ నాయకుడు పారుపల్లి గుణపతి పరామర్శించారు.

చురుగ్గా సంపు పనులు

సాక్షి స్పందన

రామగుండం: కార్పొరేషన్ 20వ డివిజన్ పరిధిలోని ఎస్టీ, బీసీ, ఎస్సీకాలనీలకు తాగునీటి అవసరాలను తీర్చేందుకు పాత ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేకంగా సంపు నిర్మాణం చేపడుతున్నారు. పాలకవర్గం గడువు గత నెలలో ముగియడంతో పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఈ విషయమై సాక్షి దినపత్రికలో ఈనెల 2న అర్ధంతరంగా నిలిచిన



అభివృద్ధి పనులు అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి కార్పొరేషన్ ఇన్‌చార్జి కమిషనర్ అరుణశ్రీ స్పందించి పనులను వేగవంతం చేశారు. మంగళవారం సంపుపై సిమెంట్ పైకప్పు పనులు చేపట్టారు.

నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

ఎలిగేడు: వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎంపీడీవో భాస్కర్‌రావు, ఎంపీవో అరిఫ్ అన్నారు. శివపల్లిలో తాగునీటి ఎద్దడి నివారణకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. గ్రామంలో రక్షిత మంచినీటి బావి, నీటి ట్యాంకులు, బోరుబావులను పరిశీలించి వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ, కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి: వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా అధికారులు చర్యలు చేపట్టారు. మండల కేంద్రంలో ఎంపీవో అనిల్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివప్రసాద్ తాగునీటి బావులు, బోర్లు, పైపులైన్లు, వాల్వులను పరిశీలించారు. కార్యదర్శి ఖాజా ముజాబుద్దీన్ మహ్మద్, కారోబార్ పురుషోత్తం, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

శ్మశానవాటిక తనిఖీ

రామగిరి: రామగిరి మండలం పన్నూర్ గ్రామాన్ని మంగళవారం మంథని డివిజనల్ పంచాయితీ అధికారి సతీశ్‌కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. శ్మశానవాటికలో నీటి సరఫరాను పరిశీలించి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంపీవో ఉమేశ్, ప్రేమలత ఉన్నారు.

చెన్నకేశవస్వామి రథోత్సవం

పాలకుర్తి: గుడిపల్లి గ్రామంలో మూడు రోజులుగా జరుగుతున్న శ్రీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

నేడు ఆలయంలో బ్రహ్మోత్సవాలు

ఫెర్టిలైజర్ సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమ్‌నగర్ ఏరియాలోని శ్రీషిరిడి సాయిబాబా దేవాలయంలో బుధవారం బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ మినేష్ నారాయణ మంగళవారం పేర్కొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరి

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని మదర్‌థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం సైబర్ నేరాలు, మహిళల రక్షణ తదితర అంశాలపై షీటీం సభ్యులు అవగాహన కల్పించారు. మోసపోయామని గ్రహించిన వెంటనే టోల్‌ఫ్రీ నంబరు 1930కి సమాచారమందించాలని షీటీం ఇన్‌చార్జి లావణ్య సూచించారు. సభ్యులు స్నేహలత, మౌనిక, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తదితరులున్నారు.

ముత్తారం: సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై గొపతి నరేశ్ సూచించారు. మంగళవారం రాత్రి లక్కారంలో సైబర్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

బస్టాండ్ ఏరియాలో నిఘా

గోదావరిఖని: బస్టాండ్ ఏరియాలోని రాజీవ్ రహదారిపై మరింత నిఘా పెంచేందుకు నూతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. మంగళవారం బస్టాండ్ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. గోదావరిఖని ప్రాంతానికి ముఖ్యమైన ప్రాంతం కావడంతో పోలీసు నిఘా పెంచుతున్నామన్నారు. 8 సీసీ కెమెరాలు, కమ్యూనిటీ పోలీసింగ్‌లో 9 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ఓదెల: గ్రామాల్లో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు మూడో కన్నులా పని చేస్తాయని పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ అన్నారు. ఓదెల మండలం కనగర్తిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రతీ ఇంటింటా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎలాంటి పెద్ద నేరాలు జరిగినా క్షణాల్లో సీసీ కెమెరాలతో ఛేదించవచ్చని తెలిపారు. సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, పొత్కపల్లి ఎస్సై దికొండ రమేశ్, ఏఎస్సై అశోక్, మాజీ ఎంపీటీసీ చొప్పరి రాజన్న, గ్రామ వీపీవో రాజు, ఆయా పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

గోదావరిఖని: జీవీవీ, అరసం సంయుక్త ఆధ్వర్యంలో బుద్ధుడి నుంచి గద్దర్ వరకు, అస్పృశ్య యోధుడు అనే రెండు పుస్తకాలను మంగళవారం ఆవిష్కరించారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో కనీస వేతన కమిటీ సభ్యులు, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్‌ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై పుస్తకాలను ఆవిష్కరించారు. అరసం జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ అధ్యక్షతన జరిగిన సభలో అరసం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పల్లెరు వీరస్వామి, మాదాసు రాంమూర్తి, స్వామి, టి.రాజారెడ్డి, వై.యాకయ్య, ఏలేశ్వరం వెంకటేశ్, మాదన కుమారస్వామి, జగదీశ్, నరసింహారెడ్డి, ధర్మపురి, మిర్యాల రాజిరెడ్డి, ఐ.కృష్ణ, కన్నం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఫెర్టిలైజర్‌సిటీ: గౌతమ్‌నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 11 కేవీ ఎఫ్‌సీఐ ఫీడర్ విద్యుత్ లైన్ మరమ్మతు దృష్ట్యా బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయముంటుందని మార్కండేయ కాలనీ అసిస్టెంట్ ఇంజనీర్ సంపత్‌యాదవ్ మంగళవారం పేర్కొన్నారు. గౌతమ్‌నగర్ ఏరియాలోని కాజీపల్లి, మాతంగికాలనీ లక్ష్మీపూర్, ఎల్కలపల్లి గేట్ ఏరియాల్లో ఉండదన్నారు.



ఓదెల: ఓదెల గ్రామంలోని రైల్వే స్టేషన్ నుంచి మండల కార్యాలయాల వరకు వెళ్లే మురుగు కాలువలు దుర్గంధం వెదజల్లుతున్నాయి. మురుగు కాలువల్లో మట్టి పూర్తిగా పేరుకుపోవటంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే శుభ్రం చేయాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

సింగరేణితో మేడిపల్లి అభివృద్ధి

గోదావరిఖని: అభివృద్ధికి దూరంగా ఉన్న మేడిపల్లి గ్రామం సింగరేణి సహకారంతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిందని మాజీ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్‌ను కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. మూడు దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ఈ ప్రాంతం సింగరేణి కృషితో సీసీ రోడ్డు, కమ్యూనిటీ హాల్, ఆర్వో వాటర్ ప్లాంట్, ఓపెన్ జిమ్, పాఠశాల గోడ ఏర్పాటు చేసుకున్నామన్నారు. జీఎం మాట్లాడుతూ.. మిగతా రోడ్లు పూర్తి చేస్తామన్నారు.

సింగరేణిని నిండా ముంచిందే కేసీఆర్, కవిత

గోదావరిఖని: సింగరేణి సంస్థను నిండా ముంచిందే కేసీఆర్, కవిత అని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ మంగళవారం విమర్శించారు. కవిత పెద్దపల్లి పర్యటనకు వచ్చిన సందర్భంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. శ్రీరాంపూర్‌లో జరిగిన బహిరంగ సభలో అప్పటి ముఖ్యమంత్రి కార్మికులకు పది వేల క్వార్టర్లు నిర్మిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. మారు పేర్ల మార్పు గురించి మాట్లాడిన కవిత ఎంపీగా ఉన్నప్పుడు ఏం చేశారో చెప్పాలన్నారు.

త్వరలో ఆర్జీ–3 ఏరియాలో కాగిత రహిత సేవలు

రామగిరి: వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఆర్జీ–3 ఏరియాలో కాగిత రహిత సేవలు ప్రారంభమవుతాయని, అందుకనుగుణంగా వివిధ గనుల విభాగాల అధిపతులు సాంకేతికతపై పట్టు సాధించాలని ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు సూచించారు. మంగళవారం జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఈ–ఆఫీస్ విధానంలో భాగంగా కాగిత రహిత కార్యకలాపాలు నిర్వహించడానికి వివిధ గనుల విభాగాధిపతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించగా.. జీఎం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సులభతర కార్యాలయ విధానం అమలు చేయడంలో భాగంగా కాగిత రహిత సేవలు భద్రతతో నిర్వహించడమే కాకుండా సకాలంలో సంబంధిత అధికారుల ఆమోదం పొందేలా ఈ–ఆఫీస్ విధానాన్ని రూపొందించారన్నారు. కార్పొరేట్ ఐఆర్పీ విభాగం ఐటీ మేనేజర్ ఎం.కిరణ్‌కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. కార్పొరేట్ ఈఆర్పీ విభాగం ప్రాజెక్టు మేనేజర్ హరిప్రసాద్, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్‌బాబు, ఎస్‌వోటూ జీఎంలు గుంజపడుగు రఘుపతి, బి.సత్యనారాయణ, ప్రాజెక్టు అధికారులు రాజశేఖర్, సీహెచ్ వెంకటరమణ, అధికారులు సుదర్శనం, రాజేంద్రకుమార్, ఐలయ్య, గుర్రం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన

గోదావరిఖని: నగరంలోని సింగరేణి ఏరియా ఆస్పత్రిలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఏరియా ఆస్పత్రి అధికారి డాక్టర్ పద్మ క్యాన్సర్‌కు సంబంధించిన పలు అంశాలను వివరించారు. సంబంధిత కరపత్రాలు పంపిణీ చేశారు.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

గోదావరిఖని: సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యం చొరవ చూపాలని గుర్తింపు యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరివి రాజ్‌కుమార్ అన్నారు. హైదరాబాద్‌లో మంగళవారం సింగరేణి సీఅండ్ఎండీ బలరాంను కలిసి మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. స్ట్రక్చర్ సమావేశం ఏర్పాటు చేసి కార్మికుల సమస్య పరిష్కారంపై నిర్ణయం తీసుకోవాలన్నారు. సీఅండ్ఎండీని కలిసిన వారిలో నాయకులు కె.సారయ్య, కందికట్ల వీరభద్రం, వైవీరావు, ముస్కె సమ్మయ్య తదితరులున్నారు.

సింగరేణి విశ్రాంత ఉద్యోగులను ఆదుకోవాలి

రామగిరి: సంస్థ అభివృద్ధికి పాటుపడిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులను ఆదుకోవాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గౌతం శంకరయ్య అన్నారు. మంగళవారం సెంటినరీకాలనీలో మాట్లాడుతూ సింగరేణిలో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు చాలీచాలని పెన్షన్ పొందుంటూ ఆర్థికంగా అవస్థలు పడుతున్నారని అన్నారు. నెలకు రూ.20వేల పెన్షన్ ఇవ్వాలని తెలిపారు. కేంద్ర బొగ్గు గనుల శాఖమంత్రి కిషన్ రెడ్డి విశ్రాంత ఉద్యోగులపై ప్రత్యేక చొరవ తీసుకొని ఏటా 5 శాతం పెంచేలా కృషి చేయలన్నారు.

కాంట్రాక్టర్‌పై దాడి

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్, ఐఎన్టీయూసీ యూనియన్ ఆర్జీ–2 వైస్ ప్రెసిడెంట్ బదావత్ శంకర్‌నాయక్ ఆర్జీ–2 ఏరియాలో సివిల్ పనులు చేస్తున్న తనపై మంగళవారం దాడి చేసినట్లు కాంట్రాక్టర్ కల్లూరు తిరుపతి పేర్కొన్నారు. భూపాలపల్లికి చెందిన కాంట్రాక్టర్ బూక్య విజయ్ తన స్నేహితుడైన మరో కాంట్రాక్టర్ తిరుపతితో కలిసి పోతనకాలనీ చౌరస్తా వద్ద పనులు చేస్తున్నారు. అక్కడికొచ్చిన శంకర్‌నాయక్ సదరు కాంట్రాక్టర్లపై దురుసుగా ప్రవర్తిస్తూ కాంట్రాక్టర్ తిరుపతిపై కర్రతో దాడి చేశాడు. విజయ్‌తోపాటు తిరుపతి ఇద్దరు కాంట్రాక్టర్లు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై శంకర్‌నాయక్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ ప్రసాద్‌రావు తెలిపారు. పోతన కాలనీ జంక్షన్ వద్ద పని జరుగుతుండగా తిరుపతి అనే కాంట్రాక్టర్ ఇక్కడికి వచ్చి తనను కులం పేరుతో దూషించాడని అతడిపై శంకర్ నాయక్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు సీఐ ప్రసాద్ రావు తెలిపారు.

నులి పురుగును నివారిద్దాం

ఎలిగేడు: ఆరోగ్యవంతమైన పిల్లల కోసం వారికి అల్బెండజోల్ మాత్రలను వేసి నులి పురుగును నివారిద్దామని మండల మెడికల్ ఆఫీసర్ నిస్సీక్రిస్టీనా అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం ఫిబ్రవరి 10 పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఫ్రీప్రేడ్నెస్, మండల టాస్క్‌ఫోర్స్ మండలస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. సోమవారం అన్ని పాఠశాలల్లో నులి పురుగు నివారణకు మాత్రలను వేస్తామన్నారు.